# నా ఉదయకాల ధ్యానములు

# My Morning Devotions

# నా ఉదయకాల ధ్యానములు

# My Morning Devotions

# ప్రభువుకు ఒక ప్రతిజ్ఞ

పరలోకమందున్న మా తండ్రి నీ నామము పరిశుద్ధ పరచబడునుగాక. నీ నామము నా హృదయములోనికి మరీ ఎక్కువగా వచ్చునుగాక మరియు అనిత్యమైన నా శరీరములో నీ చిత్తము నెరవేరునుగాక. అవసరమగు ప్రతిసారి సహాయము కొరకు వాగ్దానము చేసిన కృప యొక్క సహకారంముపై విశ్వసించుచు, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా ఈ ప్రతిజ్ఞను నేను నమోదు చేయుదును.

ప్రతిదినము కోతపని యొక్క సామాన్యమైన ప్రయోజనముల కొరకు, ప్రత్యేకముగా నాకు నేనుగా ఆ పనిలో పాల్గొని గొప్ప భాగ్యముగా ఎంచి, సంతోషించెదను. సర్వత్ర ఉన్న ప్రియమైన సహపనివారితో  పరలోక కృపాసనము వద్ద నేను జ్ఞాపకము చేసుకుందును.

సాధ్యమైతే ఇంకను చాలా జాగ్రత్తగా నిన్ను మరియు నీ ప్రియమైన మందను సేవించు ఉద్దేశము కొరకు మేలైన సమర్ధునిగా నేను ఉండునట్లు నా ఆలోచనలు, మాటలు మరియు క్రియలును పశోధించుటకు నేను ప్రతిజ్ఞ చేయుదును.

జ్యోతిషములకు, మంత్ర తంత్రకార్యములకు సంబంధముగల ప్రతి విషయము నెదిరించుటకు నేను మెలకువగా నుందునని  నీకు ప్రతిజ్ఞ చేయుదును. తండ్రియైన దేవుడు మరియు ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే నాకు యజమానులుగా నున్నారని జ్ఞాపకముంచుకొనుచు అపవాది నుండి వచ్చి యున్నవన్నీ ఈ చిక్కులన్నీ తెలివిగల రితిలో నేను తప్పక ఎదిరించెదను.

నేను అన్నిసమయములందును మరియు అన్ని స్థలములలోను స్త్రీ పురుష జాతుల యెడల అందరిలో అనగా ప్రభువు యొక్క ప్రజలు సమాజము యొక్క సమక్షములో ఎట్లు నడుచు కొందునో అదే విధముగా ఏకాంతమందును నడుచుకొందునని ఇంకను ప్రతిజ్ఞ చేయుదును.

రక్త సంబంధమైన సోదర సోదరిమణులు, భర్త, భార్య, తల్లి, తండ్రి, బిడ్డలు తప్ప మరి ఇతర స్త్రీ పురుషులతో ఏకాంతముగా గది యొక్క తలుపు పూర్తిగా తెరువ బడియుండనిచో సాధ్యమైనంత వరకు ఒంటరిగా ఒకే గదిలో ఉండుటకు నేను మాను కొందును. **R 4191:5,6; 4263:6; 4382:3; 4383:1**



## నీ కన్నులను మూయుము

మనమందరము కన్నులు మూసుకొని ఈ అంశమును ధ్యానము చేయుదము. పాపముమూలముగా ఇంకను సంభవించు కష్టము, దుఃఖము, నీచత్వము మరియు విచారము అనే దృశ్యములకు ఒక్క క్షణము మన కన్నులను మూసికొని మన మనోదృశ్యము ఎదుట పరిపూర్ణమైన భూమియొక్క మహిమను చిత్రీకరించుకొందము. పాపపు మరక ఒక్కటి కూడా పరిపూర్ణమైన సమాజము యొక్క శాంతిని స్నేహమును చెరపదు. ఒక్క చేదైన తలంపు ఒక్క ప్రేమలేని చూపు లేక మాట కూడా చెరపదు. ప్రతి హృదయమునుండి ఊరు ప్రేమ ప్రతి ఇతర హృదయమునుండి అదే విధమైన జవాబును పొందును. ప్రతి క్రియలోను కనికరము కనబడును. అక్కడ ఇంక వ్యాధి ఉండదు. ఒక్క నొప్పి లేక బాధ లేక ఏ విధమైన కుళ్ళిపోవుట అనునది ఉండదు. అటువంటి వాటి భయము కూడా ఉండదు. మీరు ఇంతవరకు చూచిన (పోల్చలేని) ఆరోగ్యకరమైన, అందమైన మానవ రూపమును ఆకారమును గూర్చి ఆలోచించి మరియు తెలుసుకొనుడి. పరిపూర్ణమైన మానవత్వము ఇంకను అపరిమితమైన సౌందర్యము కలిగియుండును లోపల ఉండు పరిశుద్ధత మానశికమైన నైతికమైన పరిపూర్ణత ప్రతికాంతివంతమైన ముఖమును ముద్రవేసి మహిమ పరచును. భూమిపైని సమాజము ఈ విధముగా నుండును. బంధువులను లేక స్నేహితులను పోగొట్టుకొని విలపించుచున్నవారు పునరుర్థాన కార్యము పూర్తియైనదని తెలిసికొనినప్పుడు వారి ప్రతి బాష్పబిందువు తుడిచివేయబడును. (ప్రకటన. 1:4)

**A 191; R 612:6**



# కీర్తనలు ౨౩

యెహోవ నా కాపరి నాకు లేమి కలుగదు.

పచ్చికగల చోట్లను ఆయన నన్ను పరుండ జేయుచున్నాడు శాంతికరమైన జలముల యొద్ద నన్ను నడిపించుచున్నాడు.

నా ప్రాణమునకు ఆయన సేద తీర్చుచున్నాడు తన నామమునుబట్టి నీతిమార్గములలో నన్ను నడిపించుచున్నాడు.

గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను నీవు నాకు తోడై యుందువు నీ దుడ్డుకఱ్ఱయు నీ దండమును నన్ను అదరించును.

నా శత్రువులయెదుట నీవు నాకు భోజనము సిద్ధ పరచుదువు నూనెతో నా తల అంటియున్నావు నా గిన్నె నిండి పొర్లుచున్నది.

నేను బ్రదుకు దినములన్నియు కృపా క్షేమములే నా వెంట వచ్చును చిరకాలము యెహోవ మందిరములో నేను నివాసము చేసెదను. **R 5653**

## నా ఉదయకాల తీర్మానము

నా ఉదయకాల తలంపులు, కోరిక ఏమనగా యెహోవ నాకు చేసిన ఉపకారములన్నిటికి నేనాయనకేమి చెల్లించుదును? రక్షణపాత్రను చేతపుచ్చుకొని యెహోవ నామమున ప్రార్థన చేసెదను, యెహోవాకు నా మ్రొక్కుబళ్ళు చెల్లించెదను ఆయన ప్రజలందరి యెదుటనే చెల్లింతును.కీర్తన. 116:12-14

బల్యర్పణ చేత నాతో నిబంధన చేసుకొనిన నా భక్తులను నా యొద్దకు సమకూర్చుడి (కీర్తన.50:5) అను దైవిక పిలుపును జ్ఞాపకము చేసుకొని నేను తీసుకొనిన తీర్మానమేమనగా, నన్ను నడిపించుచున్న దేవుని కృపద్వారా పరిశుద్ధుడనైన నేను నా మ్రొక్కుబళ్ళను నెరవేర్చి పరలోక రక్షణను నా రక్షకునితో స్వతంత్రించుకొనుటకు శరీరమును, శరీరేచ్ఛలను త్యాగము చేసెదనియు, నేను అందరితో వినయముగాను, యధార్థముగాను వుండుటకు ప్రయత్నించెదననియు, నేను నా స్వంత కోరికలను, ఘనతను వెదకక దేవుని చిత్తమును నెరవేర్చుచు, ఆయనకు ఘనత చెల్లింతును.

నేను దేవుని నా పెదవులతో జాగ్రత్తగా ఘనపరచెదననియు, నా మాటలు అందరికి తైలముగాను, ఆశీర్వాదముగాను వుండునట్లు ప్రయత్నించెదను. నేను దేవునికి, సత్యమునకు, సహోదరులందరికి గొప్పకార్యములు మాత్రమే కాక చిన్న కార్యముల యందు కూడా నమ్మకముగా వుండులాగున ప్రయత్నించెదను. దేవుని కాపుదలలో నాయొక్క గొప్ప మేలుల కొరకు అన్ని ఆశలను, ఇచ్ఛలను తొలగించే దైవిక కృపయందు నమ్మకముంచెదను.

నేను పవిత్ర హృదయము గలవానిగా మాత్రమే నడచుకొనక, మనోవిచారము, అసంతృప్తి, సొమ్మసిల్లుట మొదలగునవి పూర్తిగా ద్వేషించెదను, నా జీవితములో దేవుని దైవిక కృప వలన అనుమతించబడిన వాటినిమిత్తము సణుగను, నిరుత్సాహపడను.

ఎందుకనగా...ఏమి జరిగినా దేవుని యందు దృఢమైన విశ్వాసమును, నిరీక్షణ నాకున్నది.

**R 5165:3,6; 5727:6**

# మత్తయి 5:1-16

ఆయన ఆ జనసమూహములను చూచి కొండయెక్కి కూర్చుండగా ఆయన శిష్యు లాయనయొద్దకు వచ్చిరి.

అప్పుడాయన నోరుతెరచి ఇలాగ బోధింపసాగెను.

ఆత్మవిషయమై దీనులైనవారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది.

ధుఃఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు.

సాత్వికులు ధన్యులు; వారు భూలోకమును స్వతంత్రించుకొందురు.

నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు.

కనికరము గలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు.

హృదయశుద్ధిగలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు.

సమాధాన పరచువారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు.

నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది.

నా నిమిత్తము జనులు మిమ్మును నింధించి హింసించి మీమీద అపద్దముగా చెడ్డమాటలెల్ల పలుకునపుడు మీరు ధన్యులు.

సంతోషించి ఆనందించుడి పరలోకమందు మీ ఫలము అధికమగును ఇలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి.

మీరు లోకమునకు ఉప్పైయున్నారు. ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారముపొందును? అది బయట పారవేయబడి మనుష్యుల చేత త్రొక్కబడుటకే గాని దేనికి పనికిరాదు.

మీరు లోకమునకు వెలుగైయున్నారు; కొండమీదనుండు పట్టణము మరుగైయుండనేరదు.

మనష్యులు దీపము వెలిగించి కుంచము క్రింద పెట్టరు కాని అది యింటనుండు వారికందరికి వెలుగిచ్చుటకై దీపస్తంభముమీదనే పెట్టుదురు.

మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనీయ్యుడి.

**R 2205:6 , 2234:5 , 2240:1**

# యెహోవ మన దేవుడు

కీర్తనకారుడు ఇలా చెబుతున్నాడు... "యెహోవ అందరికి ఉపకారి అయన కనికరములు ఆయన సమస్త కార్యముల మీద నున్నవి." కీర్తన. 145:9

అన్నిటిని గూర్చి చెప్పబడిన యీ వివరణ భౌతిక ప్రపంచము యొక్క పరిపూర్ణమైన సరిహద్ధులను మరియు అతి నమ్రతిగల, అత్యంత గణమైన, చైతన్యము గల ప్రాణిని కూడా గ్రహించును. శృష్టి మొత్తము ఆయన కాపుదలతో ఉన్నది. మన దేవుడైన యెహోవా జగత్తు అంతటికిని గొప్ప చక్రవర్తి. ఆయన జ్ఞానము, శక్తి, మంచితనము, దయాలత్వము, అత్యున్నతమైన స్థానములోని బాధ్యతలన్నిటికి సమృద్ధిగా సమమైనవి. ఎవరికైతే అట్టి బాధ్యతను వహించుటకు, భరించుటకు సామర్థ్యము గలదో ఆ వ్యక్తి యొక్క మానశిక ఆధారములను గ్రహించుటకు మానవ మనస్సు దాని ప్రయత్నములందు తడబడును. ఎన్నడును తప్పిపోని జ్ఞాపక శక్తిని గూర్చి ఒక క్షణము అలోచింము. ఎన్నడును న్యాయము తప్పని తీర్పుగురించి, ఓటమి సంభవము గాకుండా నిత్యత్వము కొరకు యోచించు జ్ఞానమును గురించి, మరియు ఆ సమయములు రాబోవు యుగముల కొరకు నిర్ధోషమైన, కచ్చితమైన, ఆ ప్రణాళిక గూర్చి ఒక క్షణము ఆలోచించుము. ప్రతి వ్యతీరేకతకు ఆధారమగు వాటిని ఏది అదుపులో ఉంచగలదో, ఆ శక్తిని మరియు నైపుణ్యమును గూర్చి, చైతన్య మైనదైనను, చైతన్యము కానిదైనను ఆయన యొక్క అద్భుత ఉద్దేశముల సఫల్యము కొరకు అన్నియు కలిసి పనిచేయునట్లు చేయుట గూర్చి ఆలోచించుము. ఎన్నడును నిలిచిపోని, అలసటలేని, జాగరుకతగూర్చి, లేక సర్వసామాన్యమైన రాజ్యముయొక్క అవసరమైన చింతలనుండి



విశ్రమము కోరుట గూర్చి కూడా అలోచించుము. ఎవరు ఎప్పుడు కునుకరో, ఎవ్వరి చెవ్వులు ఎల్లప్పుడు తెరవబడియుండునో, అన్ని అవసరములు ఎల్లప్పుడు ఎవనికితెలియునో, మరియు విశాలమైన అధికారము యొక్క అన్ని ప్రయోజనములయందు చురుకుగా నున్నారో వారిని గూర్చి ఆలోచించుచుము.

**R 1560:2**